



# కరపత్రం

SINCE 2014

శనివారం జూన్ 20, 2026 | సంపుటి : 2 | సంచిక : 248 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

- నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు
- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

» ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
» విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
» విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
» సఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,జూన్19**
దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళు_న్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు.

మిగతాద్ది 2 లో



## సింగరేణి సమస్యలు
# పరిష్కరించాలి

- నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి
- బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు
- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

**పెద్దపల్లి,జూన్19 :**
'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు.

మిగతాద్ది 2 లో



## అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

- విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్
- వివిధ ప్రాంతాల నుంచి 15వేలమంది విద్యార్థుల హాజరు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనుల, ప్రారంభోత్సవాలు

**హైదరాబాద్,జూన్19 :**
ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది.

2 లో



## ఏడు రకాలే సాగు చేయాలన్న ఆంక్షలు సరికాదు

- రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలి
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**మహబూబ్‌నగర్,జూన్19 :**
ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇప్పటికే సాగులో ముందుకు సాగలేక ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం కేవలం 7 సన్నరకాల పంటలనే సాగు చేయాలని ఆంక్షలు పెట్టడం సరికాదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హితవు పలికారు.

## సింగరేణిపై బిజెపి చిల్లర రాజకీయాలు

» అక్కడ పర్యటించే హక్కు ఆ నేతలకు లేదు » ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్19 :**
సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు.

మిగతాది 2లో

## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

- స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత
- స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్19 :**
మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు.

2లో..

## కేంద్రం నిర్ణయం మేరకే కొంటే
# మీరెందుకు ?

» కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
» రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ
» రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి
» రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను
» మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు



**సిద్దిపేట,జూన్19 :**
కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు.

మిగతాది 2లో

## ఎన్నికల హామీలను
# విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్19 :**
రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు.

మిగతాద్ది 2 లో

## మూసీ రివర్‌ఫ్రంట్‌కు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

- అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ
- రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత
- అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం
- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు



**హైదరాబాద్,జూన్19 :**
తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది.

2లో..

## ఏడు రకాలే సాగు చేయాలన్న ఆంక్షలు సరికాదు

మొదటిపేజీ తరువాయి

దిగుబడి లేని పంటలను సాగు చేయాలంటే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం సూచించే ఆ ఏడు రకాల పంటలకు చీడపురుగుల సమస్య కూడా అధికంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడిక్కడ మాట్లాడుతూ గతంలో 33 సన్న రకాలను గుర్తించిన రేవంత్‌రెడ్డి సర్కార్.. ఇప్పుడు ఏడింటికే కుదించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు ఏ రకమైన పంట సాగుచేసినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే నమ్మకాన్ని, భరోసాను రైతులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్‌లోనైనా రైతు భరోసా రూ.15,000 చొప్పున వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం బోనస్ ఇవ్వడాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందని విమర్శించారు. రైతు బీమా ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చనిపోయిన రైతుల కుటుంబ సభ్యులు చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకునేనాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. 'యూరియా సామా న్యులకు ఏమి అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈసారైనా రైతులు యూరియా కోసం పడికాపులు కాయకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు చేయకపోతే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధాన్యం పోసి ధర్నా చేస్తానన్న రేవంత్.. ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రకటనలు గుప్పిస్తున్నదే తప్ప క్షేత్రస్థాయిలో రైతులకు దకిందేమీ లేదని తెలిపారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను రైతులు అడ్డికి పావుసేరు చొప్పున అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం సేకరణ బాధ్యతల నుంచి తప్పించుకొనేందుకే కుంటిసాకులు వెతుకుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

## సింగరేణిపై బిజెపి చిల్లర రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టంగా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వేరుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

## మూసీ రివర్‌ఫ్రంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కీలక అనుమతులు లభించాయి. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి. మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.

ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.

మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్. రూ.5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభించారు. రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని ప్రభుత్వ బడులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, విద్యా వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల రకాన్ని బట్టి వారి అవసరాలకు తగినట్లుగా ఈ కిట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా డిజైన్ చేసింది.

## గండిపేట భూకబ్జా కేసు షరతులతో బ్రహ్మానాయుడికి బెయిల్

గండిపేట భూకబ్జా కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడికి బెయిల్ మంజూరు అయ్యింది. ఆయనకు రంగారెడ్డి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. రూ.20 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని

రంగారెడ్డి న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను, విచారణను ప్రభావితం చేసే విధంగా ప్రవర్తించవద్దని షరతుల్లో పేర్కొంది. ఫేక్ జీవో కేసులో ఇప్పటికే ఈవోడబ్ల్యూ పోలీసులు మూడు రోజుల పాటు బొల్లా బ్రహ్మానాయుడిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ ముగిసిన తర్వాత ఆయనను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ బొల్లా బ్రహ్మానాయుడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యేకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే, కస్టడీలో మాజీ ఎమ్మెల్యే సరైన సమాధానాలు చెప్పలేదని, ఏ ప్రశ్నలు అడిగా తనకు తెలీదని మాత్రమే చెప్పారని, తాము ఆశించిన స్థాయిలో విచారణకు సహకరించలేదంటూ న్యాయస్థానం దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. కస్టడీ పూర్తి అయినందుకు బెయిల్ పొందేందుకు అర్హుడే అంటూ బొల్లా బ్రహ్మానాయుడు తరఫు న్యాయవాదులు వాదించారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు రంగారెడ్డి జిల్లా కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

## హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

**మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్**
**జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్**

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

మొదటిపేజీ తరువాయి

గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## మలేషియాలో మంత్రి నారాయణ పర్యటన

మలేషియాలో ఏపీ మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది.

# ముస్లిం మెజారిటీ దేశం కజకిస్తాన్ లో బుర్ఖా నిషేధం


Group of Kazakh girls in national costume

**మల్లిగారి కరుణాకర్, కరపత్రం ప్రతినిధి**

కజకిస్తాన్‌లో మహిళలు బహిరంగ ప్రదేశాల్లో బుర్ఖా లేదా ముఖాన్ని కప్పి ఉంచే ఎలాంటి ముసుగునైనా ధరించడం చట్టప్రకారం నిషేధించబడింది.

- కజకిస్తాన్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్యమైన కారణాలు మరియు చట్టపరమైన నిబంధనలు ఇక్కడ ఉన్నాయి.

- **చట్టపరమైన నిషేధం మరియు జరిమానాలు**

**ముఖాన్ని కప్పే దుస్తులపై నిషేధం**
దేశ లౌకికత్వాన్ని (Secularism), జాతీయ భద్రతను కాపాడటానికి కజకిస్తాన్ అధ్యక్షుడు కాస్సిమ్-జోమార్ట్ టోకాయెవ్ బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచే బుర్ఖా, నిఖాబ్ వంటి దుస్తులపై నిషేధ చట్టంపై సంతకం




చేశారు.

**శిక్షలు**
ఈ నిబంధనలను ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని దాచేలా వస్త్రాలు ధరిస్తే మొదటిసారి హెచ్చరిక జారీ చేస్తారు. ఒకే సంవత్సరంలో మళ్లీ అదే తప్పు చేస్తే భారీగా జరిమానా విధిస్తారు.

**ఫేషియల్ రికగ్నిషన్**
దేశంలో విస్తృతంగా ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల ద్వారా నేరగాళ్లను గుర్తించే 'ఫేషియల్ రికగ్నిషన్' (ముఖ గుర్తింపు) వ్యవస్థకు బుర్ఖాలు అడ్డుపడకూడదనే ఉద్దేశంతో ఈ భద్రతా నియమం తెచ్చారు.

**మినహాయింపులు**
కేవలం వైద్య కారణాలు (Medical masks), క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు మరియు విపరీతమైన చలి వాతావరణం వంటి సందర్భాలలో మాత్రమే ముఖాన్ని కప్పుకోవడానికి అనుమతి ఉంటుంది. మతపరమైన కారణాలకు ఎలాంటి మినహాయింపు లేదు.
పాఠశాల నిబంధనలు

**పాఠశాలల్లో హిజాబ్ నిషేధం:**
కజకిస్తాన్ ప్రభుత్వం విద్యాసంస్థల్లో సమానత్వాన్ని తీసుకురావడానికి కేవలం బుర్ఖా మాత్రమే కాకుండా, విద్యార్థినులు, ఉపాధ్యాయులు తల, మెడను కప్పి ఉంచే 'హిజాబ్' ధరించడాన్ని కూడా గతంలోనే నిషేధించింది.

**జాతీయ సంస్కృతికి ప్రాధాన్యత**
కజకిస్తాన్‌లో దాదాపు 70% మంది ముస్లిం జనాభా ఉన్నప్పటికీ, అక్కడ మహిళలు ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే నల్లటి బుర్ఖాలు ధరించడం వారి సాంప్రదాయ సంస్కృతిలో భాగం కాదు. అరబ్ దేశాల నుండి దిగుమతి అయిన నల్లటి దుస్తుల కంటే తమ సొంత దేశ సాంప్రదాయ జాతీయ దుస్తులను ధరించడమే ఉత్తమమని అధ్యక్షుడు స్పష్టం చేశారు.

- **కేవలం కజకిస్తాన్ మాత్రమే కాకుండా, మధ్య ఆసియాలోని ఇతర ముస్లిం మెజారిటీ దేశాలైన ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్ మరియు కిర్గిజిస్తాన్ వంటి దేశాలు కూడా ప్రజా భద్రత, లౌకికవాదం కోసం బుర్ఖాలపై ఇలాంటి నిషేధాలను అమలు చేస్తున్నాయి**

**కజకిస్తాన్ భూ వైశాల్యం**
వైశాల్యం (Area) కజకిస్తాన్ మొత్తం వైశాల్యం సుమారు 27,24,910 చదరపు కిలోమీటర్లు ($2,724,910 km^2$).

**భూభాగం ప్రకారం ప్రపంచ స్థానం**
వైశాల్యం పరంగా కజకిస్తాన్ ప్రపంచంలోనే 9వ అతిపెద్ద దేశం.
భూపరివేష్టిత దేశం (Landlocked Country) ప్రపంచంలోనే ఏ సముద్రంతోనూ నేరుగా సరిహద్దు లేని అత్యంత పెద్ద భూపరివేష్టిత దేశంగా కజకిస్తాన్ రికార్డు సృష్టించింది.

**కజకిస్తాన్ జనాభా మరియు ప్రపంచ శాతం**
(As of 2026)
**జనాభా (Population)**
కజకిస్తాన్ ప్రస్తుత జనాభా సుమారు 2.10 కోట్లు (21,083,626). జనాభా పరంగా ఇది ప్రపంచంలో 65వ స్థానంలో ఉంది.

**ప్రపంచంలో జనాభా శాతం**
ప్రపంచ మొత్తం జనాభాలో గణాంకాల ప్రకారం ప్రస్తుత ప్రపంచ జనాభా దాదాపు 830 కోట్లు. ఇందులో కజకిస్తాన్ జనాభా శాతం కేవలం 0.25% నుండి 0.26% మాత్రమే.

**సారాంశం**
కజకిస్తాన్ భూభాగం పరంగా ప్రపంచంలోనే 9వ అతిపెద్ద దేశంగా ఉన్నప్పటికీ, అక్కడ జనాభా చాలా తక్కువగా ఉండటం వల్ల జనసాంద్రత (Population Density) చదరపు కిలోమీటర్ కు కేవలం 8 మంది మాత్రమే ఉంటారు.

## మలక్పేట పోస్ట్ ఆఫీస్ ఆధార్ కేంద్రంలో ఆధార్ సేవలు --సులభంగా, వేగంగా..

**హైదరాబాద్, జూన్ 19 కరపత్రం ప్రతినిధి**
ఆధార్ కార్డు సంబంధిత సేవల కోసం ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన అవసరం లేకుండా, మలక్పేట పోస్ట్ ఆఫీస్‌లోని ఆధార్ కేంద్రం వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్నట్లు పోస్ట్ మాస్టర్ హరిప్రసాద్ తెలిపారు. ఈ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు, ఆధార్ వివరాల అప్‌డేట్, పిల్లల కోసం బాల్ ఆధార్ నమోదు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్, బయోమెట్రిక్ వివరాల మార్పులు కూడా ఇక్కడే చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

**చిరునామా మార్పు కోసం సూచనలు**
కుటుంబ సభ్యుల్లో ఒకరి ఆధార్ కార్డులో చిరునామా సరిగా ఉంటే, మిగిలిన కుటుంబ సభ్యులు సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా తమ చిరునామాను అప్‌డేట్ చేసుకోవచ్చు. ఒకవేళ కుటుంబంలో ఎవరి ఆధార్‌లోనూ సరైన చిరునామా లేకపోతే, ముందుగా కుటుంబ పెద్ద తన చిరునామాను గ్యాస్ బిల్లు, బ్యాంక్ పాస్‌బుక్ వంటి ధ్రువీకరణ పత్రాలతో అప్‌డేట్ చేసుకోవాలి. అనంతరం మిగిలిన కుటుంబ సభ్యులు అదే చిరునామాను ఆధారంగా చేసుకుని సులభంగా




మార్పులు చేసుకోవచ్చని వివరించారు. అయితే, చిరునామా మార్పు కోసం సమర్పించే పత్రాల్లో ఉన్న పేరు, ఆధార్ కార్డులోని పేరుతో పూర్తిగా సరిపోవాలని సూచించారు.

**కొత్త ఆధార్ నమోదు కోసం**
కొత్తగా ఆధార్ నమోదు చేయించుకునే వారు తప్పనిసరిగా డిజిటల్ జనన ధృవీకరణ పత్రాన్ని తీసుకురావాలి. సర్టిఫికెట్‌పై ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు అధికారిక వెబ్‌సైట్ లింక్ తెరుచుకోవాలి. అటువంటి డిజిటల్ వెరిఫైడ్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని తెలిపారు. సేవల సమయం పని దినాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయి. మలక్పేట పోస్ట్ ఆఫీస్, మూసారాంబాగ్




మెట్రో స్టేషన్ సమీపంలో, పీవీఆర్ మాల్ పక్కన ఉంది. మరిన్ని వివరాల కోసం ప్రజలు నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలని పోస్ట్ మాస్టర్ హరిప్రసాద్ కోరారు.

-- హరిప్రసాద్
పోస్ట్ మాస్టర్, మలక్పేట పోస్ట్ ఆఫీస్, హైదరాబాద్ -- 500036. ఈ కథనాన్ని ప్రెస్ నోట్ లేదా పత్రిక ప్రచురణ శైలిలో మరింత ఆకర్షణీయంగా కూడా తయారు చేయగలను.

## మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలకు బీఎస్పీ నాయకుల మద్దతు

**కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**
**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూన్ 19:**




తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు అంబాల ప్రభు, మొగులయ్య మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్డ్ పే కార్మికుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని పేర్కొంటూ, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించి కనీస వేతనాన్ని రూ.26 వేలుగా నిర్ణయించాలని, కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రాధాన్యత క్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు దహన సంస్కారాల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని, రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్, వాటర్ వర్క్స్, హరితహారం విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లకు ప్రతి సంవత్సరం అవసరమైన రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్లు, జవాన్లకు ఇతర శాఖల ఉద్యోగులతో సమానంగా డ్రైవర్స్ కేటగిరీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని బీఎస్పీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి తిరుపతి, శ్రీనివాస్, కోమల రవి, నరేష్, ఎం. కుమార్, సుజాత, శృతి, రాసపల్లి సంజీవ్, మరేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. రిలే దీక్షల్లో పాల్గొన్న కార్మికులకు సంఘీభావం తెలుపుతూ వారి న్యాయమైన హక్కుల సాధనకు అన్ని వర్గాలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

## వరుణ దేవుడు కరుణించాలని దేవాలయాల్లో జలాభిషేకాలు

**వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు**
**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట, జూన్ 19:**
ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామస్తులు ప్రత్యేక పూజలు, జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంతో పాటు మహాలక్ష్మి, భూలక్ష్మి సమేత బొడ్రాయి, పెద్దమ్మతల్లి దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో జలాభిషేకాలు నిర్వహించి వరుణ దేవుని కరుణ కోసం ప్రార్థనలు చేశారు. గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవతలకు అభిషేకాలు చేసి గ్రామానికి, రైతాంగానికి శ్రేయస్సు కలగాలని ప్రార్థించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామ ప్రజలంతా ఏకమై ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇల్లంతకుంట మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. మృగశిర కార్తె ప్రారంభ దశలో కురిసిన వర్షాలతో రైతులు ఆశాజనకంగా వ్యవసాయ పనులు ప్రారంభించి విత్తనాలు వేశారని, అయితే ఆ



తరువాత ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల పరిస్థితిపై ఆందోళన నెలకొందన్నారు. రైతులు అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సాగు పనులు చేపట్టారని, ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతాయనే భయం వెంటాడుతోందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజల కోరిక మేరకు దేవాలయాల్లో జలాభిషేకాలు నిర్వహించి వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు, బావులు నిండాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. పంటలు బాగా పండితేనే రైతు కుటుంబాలు ఆనందంగా ఉంటాయని, రైతాంగం అభివృద్ధి చెందితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రత్యేక పూజల సందర్భంగా మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ దేవతలను ప్రార్థించారు. గ్రామ



యువకులు, పెద్దలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ శ్రేయస్సు కోసం సంకల్పం చేశారు. ఆలయాల్లో నిర్వహించిన జలాభిషేక కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకోగా, గ్రామ ప్రజలంతా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసం ఇంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ కళ్లెం సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచులు ఎక్కటి మధుసూదన్ రెడ్డి, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ వరుణ దేవుని కటాక్షంతో త్వరలోనే మంచి వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగిపోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. రైతాంగం సుభిక్షంగా ఉండి గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలని ప్రార్థించారు.

## ప్రజల గడపకే సంక్షేమం -- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూన్ 19:**
హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు స్వయంగా వెళ్లి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ, వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ జావేద్, కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, చింతల శ్రీనివాస్, మంద రాజేష్, ఆర్యన్ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమ్ మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన సేవలు మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల దీక్షకు బీజేపీ సంఘీభావం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు కొనసాగుతున్న కార్మికుల రెండో రోజు నిరసన దీక్షకు శుక్రవారం బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులకు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర కోశాధికారి గుర్రం అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు, నాయకులతో పాటు మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సరిపల్లి నరేష్ ప్రధాన కార్యదర్శి దొబ్బల లచ్చయ్య, సావనపల్లి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్,బొడ్డు శ్రీనివాస్, గాజుల వజ్రమ్మ, వావిలాల లక్ష్మి, పుప్పాల మమత వావిలాల రాధ కార్మికులు పాల్గొన్నారు.

## న్యూఅర్బన్ కాలనీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణంలోని 14వ వార్డు న్యూఅర్బన్ కాలనీ రెండవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కొత్తగా చేరిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ ప్రాజెక్టు సీడీపీవో సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దాసారపు శారద, వార్డు ఆర్పీ జి. రేణుక, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభ్యాసానికి ఇది తొలి అడుగుగా నిలుస్తుందని అంగన్వాడీ టీచర్ తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన చేనేత సహకార సంఘం కార్యవర్గం

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ చేనేత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తాటికొండ రాజయ్యతో పాటు కార్యవర్గ సభ్యులు మూకుమ్మడిగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చేనేత బకాయిల విడుదల, యార్న్ డిపో ఏర్పాటు, చేనేత ఉత్పత్తులకు ఆర్డర్లు కల్పించడం ద్వారా నేతన్నలకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు ప్రజల్లో పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ అధ్యక్షులు తుమ్ మధు, కౌనిల్సరు కొక్కుల బాలకృష్ణ, ఇప్పపూల అజయ్, చేనేత కార్యవర్గ సభ్యులు దూస రాజేశం, పులి సత్యనారాయణ, తాటికొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు





**కరపత్రం ప్రతినిధిఇల్లందకుంట, జూన్ 19**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి, సామాన్య ప్రజల గొంతుకగా నిలిచారని కొనియాడారు. యువతలో చైతన్యం నింపుతూ దేశ భవిష్యత్తు కోసం కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తున్న రాహుల్ గాంధీ సమాన అవకాశాలు కలిగిన భారతదేశ నిర్మాణమే తన లక్ష్యమని పలు సందర్భాల్లో స్పష్టం చేశారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని నాయకులు అన్నారు. రాహుల్ గాంధీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించేలా ఆశీర్వదించాలని కోరుతూ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల రామకృష్ణ, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, గుత్తికొండ రవికుమార్, ఎండి అజ్గర్ పాషా, మీస రాజయ్య, బైరెడ్డి కొండారెడ్డి, మర్రి వీరారెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, ఆకుల రాము, మిట్ట మోహన్ రావు, భోగం సాయిరా, జిల్లెల సందీప్ రెడ్డి, కారింగుల రాజేందర్, గోలి కిరణ్, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాలరెడ్డి, గొడుగు మానస, భోగం పృథ్వీరాజ్, ఆరే రమేశ్ రెడ్డి, గూడెపు ఓదేలు, మారపల్లి వేణు, రేణికుంట్ల రవీందర్, ధార నరేష్, జక్కు కుమారస్వామి, మారపల్లి వంశీ, జిల్లెల జలేందర్ రెడ్డి, దాసరి తిరుపతి రెడ్డి, మడిపల్లి కుమార్, తోట రాజు, బోయిని విష్ణు, బూర్గుల రాజు, తెప్ప విజయ్, భోగం రాజేందర్, కాశమల్ల సతీష్, భోగం చిరంజీవి, వంతడుపుల రాజు, పోడేటి కుమార్, కాటిపల్లి రాజేశ్వర్ రెడ్డి, కరింగుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటిన కాంగ్రెస్ యువజన నాయకుడు తోటరాజు





**ఇల్లంతకుంట, జూన్ 19 కరపత్రం ప్రతినిధి**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు తోటరాజు రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా నాయకుడి జన్మదినాన్ని జరుపుకోవాలనే ఉద్దేశంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యువతలో సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మల్లన్నపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకుడు తోటరాజు ముందుగా రక్తదానం చేసి ఇతర యువకులను కూడా రక్తదానం చేయడానికి ప్రోత్సహించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని పలువురు యువకులు కూడా శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తోటరాజు మాట్లాడుతూ, రక్తదానం అనేది మానవత్వానికి ప్రతీక అని, మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం మరొకరి జీవితాన్ని కాపాడగలదని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి సమయంలో రక్తం అవసరమయ్యే వారికి రక్తదాతలు దేవుళ్లతో సమానమని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి తరచూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ యువతకు ప్రాధాన్యత ఇస్తూ దేశ భవిష్యత్తు యువశక్తిలోనే ఉందని చెబుతుంటారని, అలాంటి నాయకుడి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తోటరాజు తెలిపారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదాన శిబిరం ప్రారంభానికి ముందు నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి యువతను రక్తదానం చేయడానికి ప్రోత్సహించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా యువజన నాయకుడు సాయిని రవి మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, యువతలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. ములుగురి సదయ్య మాట్లాడుతూ రక్తం అనేది కృత్రిమంగా తయారు చేయలేని అమూల్యమైన ద్రవమని, అవసరమైన సమయంలో రక్తదాతలే ప్రాణదాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఎండి సజ్జు మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని, తోటరాజు చేసిన రక్తదానం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. పార్లపల్లి నాగరాజు, బోడిగే శ్రీకాంత్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారానే నాయకుల పట్ల నిజమైన గౌరవాన్ని చాటవచ్చని పేర్కొన్నారు. మాచనపల్లి గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావడం గొప్ప విషయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సాయిని రవి, ములుగురి సదయ్య, ఎండి సజ్జు, పార్లపల్లి నాగరాజు, బోడిగే శ్రీకాంత్, మాచనపల్లి గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, సాగర్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం సేవా కార్యక్రమాలకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. యువజన నాయకుడు తోటరాజు చేసిన రక్తదానం స్థానిక యువతకు స్ఫూర్తినిస్తూ, సమాజంలో మానవతా విలువలను మరింత బలోపేతం చేసే దిశగా ఒక సానుకూల సందేశాన్ని అందించింది. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తోటరాజు సేవా తత్వాన్ని అభినందిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎక్మో విధానం ఒక సంజీవలా పనిచేస్తుంది యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జూన్ 19**
తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' విధానం ఒక సంజీవనిలా మారుతోందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను , మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాణం నిలిపే 'ఎక్మో' విధానం: చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో-వీనస్ ఎక్మో' లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని, ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుందనీ,ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుందనీ ,ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు, దాత దొరికేవరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు. సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి: ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ, గుండె-ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని,ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు. విజయవంతమైన రికవరీ విధానం శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం , వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు. విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి ,మేనేజర్ హరీష్ రెడ్డి , ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.